

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

October - December, 2021 | *For private circulation only* | Volume - 1 Issue -12





## బడ్జెట్‌లో న్యాయమైన వాటా దళితుల హక్కు

– పాల్ దివాకర్, ఛైర్‌పర్సన్, ఆసియా దళిత హక్కుల ఫోరం

**ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులు ఎదుర్కొని మరెన్నో పోరాటాలకోర్చి కష్టించి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం 2013 ద్వారా బడ్జెట్‌లో న్యాయమైన వాటా పొందడం ప్రతి దళితుని హక్కు. ఈ హక్కుని సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి సాధించేందుకు దళిత గిరిజనులు సమైక్యంగా ముందుకు సాగాలని ఆసియా దళిత హక్కుల ఫోరం ఛైర్‌పర్సన్ ఎన్. పాల్‌దివాకర్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 26, 27, 2021 తేదీలలో గుంటూరు అరండల్‌పేట లోని హోటల్ వి. రాయల్‌పార్క్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షతన 2020-23 బడ్జెట్‌లో ఎస్సీ , ఎస్టీలకు ప్రాధాన్యతలు అనే అంశంపై నిర్వహించిన "రాష్ట్ర స్థాయి ప్రీ బడ్జెట్ కన్సల్టేషన్" లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. పాల్ దివాకర్ మాట్లాడుతూ కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా అభివృద్ధి, సాధికారతే ధ్యేయంగా దళిత గిరిజనులు పోరాడాలని సూచించారు.**

**దళిత** గిరిజనులకు కేవలం ప్రాతినిధ్య పాత్ర మాత్రమే ఇచ్చి వారి అభివృద్ధికి అవసరమైన వనరులను అందించకుండా బలహీనులుగా మారుస్తున్న విధివిధానాల మార్పుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దళిత గిరిజనుల ప్రాథమిక మరియు చట్టబద్ధమైన హక్కైన సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను పర్యవేక్షించేందుకు పౌర సంఘాలన్నీ బడ్జెట్ దళాలుగా రూపొందాలని సూచించారు. నేటికీ దళిత గిరిజనులను పీడిస్తున్న అస్పృశ్యత మరియు వివక్షతను రూపుమాపేందుకు అవసరమైన కార్యక్రమాలను చేపట్టేందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలుపై క్షేత్రస్థాయి పరిశోధన నిర్వహించి అమలులోని అంతరాలు మరియు సబ్‌ప్లాన్ నిధుల మళ్ళింపు మొ॥ వాటిపై చర్చించి, ప్రతిపాదనల రూపకల్పన ద్వారా విధానాల మార్పుకై కృషిచేసే గొప్ప దళాలుగా ఎదగాలని పౌర **సంఘాలకు పిలుపునిచ్చారు.**

**జూమ్ కాల్ ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న ఢిల్లీ యూనివర్శిటీ రాజనీతి విభాగం ఆచార్యులు ప్రొ॥ ఎన్. సుకుమార్** మాట్లాడుతూ అభివృద్ధి సాధించేందుకు, సాదికారత దిశగా పయనించేందుకు దళిత గిరిజనులకు మిగిలిన ఏకైక ఆయుధం విద్యని, అయితే రానురాను విద్యపై ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మరియు ఉన్నత విద్యావకాశాలకు



ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం తగ్గిపోవడం ఎంతో బాధాకరమన్నారు. విద్యకు ప్రభుత్వం అందిస్తున్న బడ్జెట్ 16.4% నుండి 10.7%కు తగ్గిపోవడంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యపై ఆధారపడిన దళిత గిరిజనుల విద్యార్థి/విద్యార్థినుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులలో దళిత గిరిజనుల విద్యాభివృద్ధికి తగిన విధి, విధానాలు, కార్యక్రమాలు మరియు పథకాలను రూపొందించి పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అంతేగాక దళిత గిరిజన యువతను వ్యాపార అవకాశాల్ని అందిపుచ్చుకునే దిశగా ప్రోత్సహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నత విద్యావకాశాల వైపు వెళ్ళే దళిత గిరిజన యువతకు మద్దతుగా ఉండి సహాయ సహకారాలందించేందుకు యూనివర్సిటీ స్థాయిలో సోషల్ మెంటార్ షిప్ ప్రోగ్రాం వంటివి కార్యరూపం దాల్చితే యువతకు ఎంతో భరోసా దొరుకుతుందని అభిప్రాయపడ్డారు.



**దళిత స్త్రీ శక్తి కన్వీనర్ గడ్డం ఝాన్సీ** మాట్లాడుతూ దళిత గిరిజన మహిళలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి శిక్షణ మరియు మెరుగైన ఉపాధి అవకాశాల్ని కల్పించడానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు దక్కుతున్న నామమాత్రపు గౌరవం, గుర్తింపు మరియు చిన్నచూపు వంటివి సమాజ అభివృద్ధికి ఆటంకాలుగా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. అదేవిధంగా దళిత గిరిజన బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల్ని అరికట్టేందుకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెంచాలని మరియు రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సాధికారతకు అనువైన వాతావరణాన్ని సృష్టించే విధంగా ప్రభుత్వ కార్యక్రమాల రూపకల్పన జరగాలని కోరారు.



**దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్** మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు, వనరులపై సరైన అవగాహన లేకపోవడం వలన దళిత గిరిజనులు అభివృద్ధి సాధించలేక వెనుకబడిపోతున్నారని అన్నారు. సామాజిక, ఆర్థిక అంతరాలను రూపుమాపడానికి అవసరమైన నిధులను కేటాయించడం ద్వారా మాత్రమే దళిత గిరిజనుల సాధికారత సాధ్యమౌతుందని వివరించారు. పథకాల రూపకల్పనలో కమ్యూనిటీ భాగస్వామ్యం మరియు బడ్జెట్ వికేంద్రీకరణ కమ్యూనిటీ అభివృద్ధికి ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. గత 7 సం॥ లలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా ఆయా వర్గాలు సాధించిన ప్రగతి మరియు ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల ప్రభావం కమ్యూనిటీపై ఏవిధంగా ఉన్నది అనే అంశాలపై ప్రత్యేక అధ్యయనం చేసేందుకు పౌర సమాజం చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో **దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యదర్శి కె. చిట్టిబాబు, ఎపిశాట్ కో-ఆర్డినేటర్ డా॥ నాగరాజు, డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అనిల్‌కుమార్, డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ బి. రమణమూర్తి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుండి 153 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.** *

# ప్రతిపాదనలు

1. **ఆంధ్రప్రదేశ్ యస్.టి., యస్.టి. సబ్‌ప్లాన్ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ యస్.సి, యస్.టి. ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి:**
కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ స్థానంలో తీసుకువచ్చిన నీతి ఆయోగ్ సిఫారసులను అనుసరించి ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లను కలిపివేయడం వలన ఈ ఆర్థిక సంవత్సరం 2017-18 వార్షిక బడ్జెట్ నుండి ఒకే బడ్జెట్ విధానం అమల్లోకి రానుంది. దీనివలన ఎన్నో ఏళ్ల నుండి ఉద్యమించి దళిత గిరిజనులు సాధించుకున్న సబ్‌ప్లాన్ చట్టానికి విలువ లేకుండా పోతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టక ముందు ఈ చట్టాన్ని అనుసరించి యస్.సి., యస్.టి. ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి.
2. **సబ్‌ప్లాన్ నిధులను దళిత, గిరిజనులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పథకాలకు మాత్రమే ఖర్చు చేయాలి:**
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం యస్.సి. సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను 44 శాఖల ద్వారా, యస్.టి. సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను 43 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నది. వీటిలో చాలా శాఖలు దళిత గిరిజనులకు ప్రత్యక్షంగా ఎటువంటి లబ్ధి చేకూర్చడం లేదు.
**ఉదా:** రవాణా శాఖ.
3. **సబ్‌ప్లాన్ నిధులను నేరుగా యస్.సి., యస్.టి. నోడల్ ఏజన్సీలకు ఇవ్వాలి:**
కేటాయించిన మొత్తం బడ్జెట్‌ను నేరుగా నోడల్ ఏజెన్సీలకు అప్పగించి కార్యక్రమాల రూపకల్పన, నిధుల కేటాయింపు, పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలి.
4. **సబ్‌ప్లాన్ చట్టానికి ఉన్న కాలపరిమితిని తొలగించాలి:**
సబ్‌ప్లాన్‌కు విధించిన 10 సం॥ల కాలపరిమితి 2023కు ముగియనున్నది. కావున ఆ కాల పరిమితిని తొలగించాలి.
5. **ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సం॥లో కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా కలిపి ఖర్చుచేయాలి.**
6. **సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించాలి:**
ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం గత 5 సం॥లలో (2014-19) జరిగిన నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించాలి. ఆ కాలంలో సబ్‌ప్లాన్ ద్వారా ఖర్చుపెట్టిన నిధుల వినియోగం, అభివృద్ధి చెందిన కటుంబాలు, వ్యక్తుల, నివాస ప్రాంతాలపై నివేదిక రూపొందించి అసెంబ్లీలో చర్చించాలి.
7. **సబ్‌ప్లాన్ అమలు కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి:**
ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు ఏర్పరచినట్లు సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమించాలి.
8. **సబ్‌ప్లాన్ ద్వారా అమలుచేస్తున్న పథకాల రూపకల్పనలో ఆయావర్గాల ప్రజలను భాగస్వాములను చేసి ప్రజల ప్రాధాన్యతలకు అనుగుణంగా పథకాల రూపకల్పన బడ్జెట్ కేటాయింపులు జరపాలి.**
9. **ప్రతి జిల్లాలో జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటుచేయాలి:**
చట్టంలోని సెక్షన్ 22(1) ప్రకారం సబ్‌ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలి, వాటికి ఆయా జిల్లాల్లోని ఎం.ఎల్.ఎ., ఎం.పి.లు, ఎమ్మెల్సీలలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించాలి.
10. **రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటీ:**
ఉపాధి హామి పథకాన్ని పర్యవేక్షణ చేయుటకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటచేసిన 'అప్నా' తరహా వ్యవస్థను ఏర్పాటుచేసి పౌర సంఘాలను, ఎన్జీఓ లను భాగస్వాములను చేయాలి.
11. **ఎస్సీ, ఎస్టీ సాధికారత విజన్ డాక్యుమెంట్:**
దళిత గిరిజనులు మరియు ఇతరుల మధ్య అభివృద్ధిలో ఉన్న అంతరాలను అధ్యయనం చేసి రాబోవు దశాబ్దానికి దళిత, గిరిజనుల సాధికారత దిశగా విజన్ డాక్యుమెంట్ రూపొందించి అమలుచేయాలి.
12. **ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఎస్సీ, ఎస్టీ బాలికల కోసం ప్రత్యేక గురుకుల కళాశాలల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలి.**
13. **సఫాయి కర్మచారులు, వేస్ట్ పిక్కర్లు, ట్రాన్స్‌జండర్లు, హెచ్.ఐ.వి. బాధితుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలి.**
14. **ప్రతి గ్రామంలో స్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలి.**
15. **ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటుచేయాలి.** ✱

Budget watch ₹

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి

– అల్లడి దేవకుమార్,
రాష్ట్ర కార్యదర్శి, డిబిఆర్‌సి

**ఎస్సీ, ఎస్టీలు మరియు ఇతర వర్గాల వారికి అభివృద్ధిలో గల వ్యత్యాసాలను నిర్మూలించేందుకు ఏర్పాటుచేసిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ లక్ష్య సాధన దిశగా పథకాలను రూపొందించి, వాటి అమలుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలని డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు.**

గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో **"సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో సబ్‌ప్లాన్ బడ్జెట్‌పాత్ర మరియు ఆయా జిల్లాల్లో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న సవాళ్ళు-కార్యాచరణ"** అనే అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశాలలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ హోదాలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం-2013 ద్వారా కేటాయించిన నిధులను కేవలం ఆయా వర్గాలలోని వ్యక్తులు, కుటుంబాలు, సమూహాల అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేసేవిధంగా పథకాలను రూపొందించాలని కోరారు.

గిరిజన సంక్షేమ హాస్టళ్ళలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరియు జీవన నైపుణ్యాలను మెరుగుపరచే విధంగా కార్యక్రమాల్ని రూపొందించి అమలుచేయాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్ కేటాయింపులపై వస్తున్న అవరోధాలను తొలగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని అందరికీ స్కాలర్‌షిప్స్ అందే విధంగా కృషి చేయాలన్నారు.

దళిత గిరిజన మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకునేవిధంగా ప్రజా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు.




## ప్రకాశం జిల్లా

**ఒంగోలు** లోని మల్లయ్య లింగం భవన్ నందు జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పి. లక్ష్మయ్య, హోప్స్ స్వచ్ఛంధ సంస్థ డైరక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ అధ్యక్షులు దాసరి సుందరం, జైభీమ్ సేవాదళం రాష్ట్ర అధ్యక్షులు జాలాది మోహన్, పౌరసమాజం జిల్లా నాయకులు జి. నరసింహారావు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గెల్లా నాగమల్లి, జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఛైర్మన్ గురజాల రాజేశ్వరరావు, ఎన్జీవో ప్రతినిధులు బిల్లా శరత్, ప్రసాదరావు, నటరాజ్, డిబిఆర్‌సి ప్రతినిధులు నాగమణి, ఆదినారాయణ మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా|| బి. ఆర్. అంబేద్కర్




## గుంటూరు జిల్లా

**గుంటూరు** లోని ఎస్సీ రైల్వే ఎంప్లాయిస్ భవన్ నందు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కన్వీనర్ ఎమ్. చిన్నప్ప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ డైరక్టర్ కె. సాల్మన్‌రాజ్, దళిత స్త్రీశక్తి రాష్ట్ర కో-ఆర్డినేటర్ హేమలత, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు, జిల్లా బడ్జెట్‌వాచ్ కమిటీ ప్రెసిడెంట్ చంద్రనాయక్, దారా నాగేశ్వరరావు (సి.ఇ.ఒ., మన్నా ఎక్స్‌పోర్ట్స్), డిబిఆర్‌సి ప్రతినిధులు ఎమ్. వెంకటరమణ, జె. మంజుల, వి. రవితేజ, బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## పశ్చిమ గోదావరి జిల్లా

**ఏలూరు** లోని సి.ఐ.టి.యు. భవన్ నందు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కన్వీనర్ సింగవరపు జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా దళిత్‌రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. మణిసింగ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎమ్. అజయ్‌బాబు, సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ డైరక్టర్ స్వర్ణ, డిబిఆర్‌సి ప్రతినిధులు గోసాల ఝాన్సీరాణి, బి. సురేష్ మరియు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు




## కృష్ణా జిల్లా

**విజయవాడ** లోని ప్రెస్ క్లబ్ నందు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కన్వీనర్ పి. రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు యేసుబాబు, మాలమహానాడు కార్యదర్శి నాయుడు, మహిళా మండలి నాయకులు స్వర్ణకుమారి, ప్రేమలత, డిబిఆర్‌సి ప్రతినిధులు జి. ఝాన్సీరాణి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ హ్యాండ్‌వాష్ డే

## అవగాహన కార్యక్రమాలు

అంతర్జాతీయ హ్యాండ్‌వాష్ డే సందర్భంగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు 1000 మంది పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.


పెదపాడు, పశ్చిమ గోదావరి జిల్లా




బాలాజీనగర్, ప్రకాశం జిల్లా





నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్





# అంతర్జాతీయ టాయిలెట్స్ డే



## అవగాహన కార్యక్రమాలు

అంతర్జాతీయ టాయిలెట్స్ డే సందర్భంగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు 900 మంది పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.






శ్రీపర్రు, పశ్చిమ గోదావరి జిల్లా



దర్శి, ప్రకాశం జిల్లా




భట్లూరు, గుంటూరు జిల్లా

# వేస్ట్ పిక్కర్లు ఆరోగ్య పరిరక్షణపై దృష్టిపెట్టాలి

**- మహాలక్ష్మి, మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ మేనేజర్, పశ్చిమ గోదావరిజిల్లా**



**పరోక్షంగా పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా ఉంటున్న వేస్ట్ పిక్కర్లు వ్యక్తిగత మరియు కుటుంబ ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పశ్చిమగోదావరి జిల్లా మెప్మా మిషన్ మేనేజర్ మహాలక్ష్మి అన్నారు.**

అక్టోబర్ 28, 2021న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరునందు నిర్వహించిన "వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ అధికారులతో ముఖాముఖి" కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు పనివేళల్లో చెత్త, మురికిలో ఉండాల్సివచ్చినప్పటికీ ఎప్పటికప్పుడు పరిసరాల మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వీలైనంతవరకూ అందుబాటులోని పోషకాహారాన్ని సమయానికి తీసుకోవాలని సూచించారు.



ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా

ఇంటివద్ద ప్రసవాలు సురక్షితం కాదు కనుక వేస్ట్‌పిక్కర్లు అందుబాటులోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ, అభి వృద్ధి పథకాలను పొందేందుకు అవసరమైన గుర్తింపు కార్డులను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులు కలిగిన వేస్ట్ పిక్కర్లు గ్రూపులుగా మారి స్వయం సహాయక సంఘాల ుగా అవడం వలన మెప్మా నుండి రుణాలు పొందే అవకాశం ఉందని తెలియజేశారు. ఈవిధంగా గ్రూపులుగా ఏర్పడడం వలన గ్రూపులలోని సభ్యులకు పొదుపు చేయడం అలవాటు అవుతుందని మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన వైఎస్సార్ ఆసరా, వడ్డీలేని రుణాలు, రుణమాఫీ మొ॥ పథకాల ద్వారా సులభంగా లబ్ధి పొందవచ్చని సూచించడం జరిగింది.

ఏలూరు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు కార్డులను పొందేందుకు వేస్ట్ పిక్కర్లు వలసలు వెళ్ళడం విడిచిపెట్టి స్థిరంగా ఒక ప్రాంతంలో నివాసాలు ఏర్పాటుచేసుకుని ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలు, ప్రభుత్వ పాఠశాలల ద్వారా పిల్లలందరికీ ఉచిత విద్యనందిస్తున్న క్రమంలో వేస్ట్ పిక్కర్లు తమ పిల్లలను తమతోపాటుగా చెత్త ఏరుకునేందుకు తీసుకువెళ్ళకుండా పాఠశాలల్లో చేర్పించడం వల్ల వారి భవిష్యత్ మారే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోను పిల్లల చదువును ఆటంకపరచవద్దని కోరారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సేవల్ని వినియోగించుకోవాలని వివరించడం జరిగింది. చదువుకోనప్పటికీ ప్రతి ఒక్కరూ రోజువారీ సంపాదనలో కొంత మొత్తాన్ని పొదుపు చేయడం అలవాటు చేసుకోవడం ద్వారా అత్యవసర సమయాల్లో ఇతరులపై ఆధారపడనవసరం లేదని అన్నారు.

**డిబిఆర్‌సి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సిటీ కో-ఆర్డినేటర్ బి. సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కో-ఆర్డినేటర్ బి.రమణమూర్తి, జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్. జ్యోతి, కమ్యూనిటీ మొబిలైజర్ జి. ఝాన్సీరాణి మరియు 30 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.** *



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

పెనమలూరు, విజయవాడ




# వేస్ట్ పిక్కర్లకు పనిభద్రత కల్పించేందుకు కృషి చేస్తాం

**- బాబు శ్రీనివాసరావు,** ఎ.ఎమ్.హెచ్.ఓ, విజయవాడ

**విజయవాడ నగర పరిసర ప్రాంతాలలో రోడ్లమీద, డంపింగ్ యార్డులలో చెత్త ఏరుకుంటూ వేరే జీవనాధారం లేక దుర్భర పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్న వేస్ట్ పిక్కర్లు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు తగిన సహాయ సహకారాలందిస్తామని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎ.ఎమ్.హెచ్.ఓ బాబు శ్రీనివాసరావు అన్నారు.**

నవంబర్ 12, 2021న విజయవాడ పెనమలూరులో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "వేస్ట్ పిక్కర్లకు మున్సిపల్ కార్పొరేషన్ మరియు మెప్మా అధికారులతో ముఖాముఖి" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా డోర్-టు-డోర్ కలెక్షన్‌లో భాగస్వామ్యం కల్పించి పనిభద్రత అందించేందుకు తగిన ప్రణాళికలను మున్సిపల్ కార్పొరేషన్ రూపొందిస్తున్నట్లు వివరించారు. గుర్తింపు కార్డులు లేకపోవడం మరియు సమాచార, అవగాహనా లేమితో అర్హులైనప్పటికీ ఎంతోమంది వేస్ట్ పిక్కర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోలేక పోతున్నారని అటువంటి వేస్ట్ పిక్కర్ల అభివృద్ధి కోసం డిబిఆర్‌సి వంటి సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వేస్ట్ పిక్కర్లు సామాజిక, ఆర్థికాభివృద్ధికై డిబిఆర్‌సి చేస్తున్న పనిలో భాగంగా తనవంతు పూర్తి సహాయ సహకారాలందిస్తానని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న MRO V. శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు మరియు సరైన వసతి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న వేస్ట్ పిక్కర్ల సమస్యలను డిబిఆర్‌సి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడంతో క్షేత్రస్థాయిలో సందర్శించి వాస్తవాలను పరిశీలించి నివేదికను తయారు చేశామని త్వరలోనే జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వేస్ట్ పిక్కర్లందరికీ పక్కా ఇళ్లు మంజూరయ్యేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

**ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, రీసెర్చ్ అసోసియేట్ హిమబిందు, విఆర్ఓ కృష్ణ, రమేష్, ఆర్.ఐ. ఆనంద్‌బాబు, డిబిఆర్‌సి కృష్ణాజిల్లా కో-ఆర్డినేటర్ రమాదేవి, సిటి కో-ఆర్డినేటర్లు ఝాన్సీరాణి, మూర్తి మరియు 40 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.**




## వేస్ట్ పిక్కర్ల జీవనోపాధులను మెరుగుపర్చేందుకు
# మూడు చక్రాల బల్ల రిక్షాలు మరియు తోపుడుబండ్ల పంపిణీ కార్యక్రమము

పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన మూడు చక్రాల బల్ల బండ్ల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా మెప్మా మిషన్ మేనేజర్ మహాలక్ష్మి, మెప్మా ఐ.టి. కో-ఆర్డినేటర్ నానిబాబు, దళిత బడ్జెట్‌వాచ్ కమిటీ మెంబర్ ఎమ్. అజయ్‌బాబు, డిబిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్. జ్యోతి, కమ్యూనిటీ మొబిలైజర్ గోసాల ఝాన్సీరాణి, సిటి కో-ఆర్డినేటర్ బి. సురేష్ బాబు మరియు వేస్ట్ పిక్కర్లు.

విజయవాడలోని వేస్ట్ పిక్కర్లకు బల్ల బండ్లను పంపిణీ చేస్తున్న డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ పి. రమాదేవి, వై.సి.ఎస్.మూర్తి, స్థానిక ప్రజా ప్రతినిధులు







డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో మత్స్యకారులకు 3 చక్రాల బల్లబండ్లు పంపిణీ చేస్తున్న మత్స్యశాఖ అభివృద్ధి అధికారి జి. రాము, మత్స్యకార సహకార సంఘం ఛైర్మన్ మేకల ఆదినారాయణ, విఆర్‌వొ ఎం. శ్రీనివాసరావు, డిబిఆర్‌సి జిల్లా కో- ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు.


ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




సత్తేటి రాంబాబు

**సత్తేటి రాంబాబు,** 42 సం॥లు భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని వైఎస్సార్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సమీపంలోని పోణంగి డంపింగ్ యార్డులో చెత్త సేకరించి, వాటిని అమ్మగా వచ్చిన ఆదాయంపై జీవనం సాగించే వేస్ట్ పిక్కర్.చెత్త సేకరణ తప్ప వేరే వృత్తి తెలియదు. అనేక సం॥లుగా చెత్తతో పనిచేయడం వలన తరచుగా ఎదురయ్యే అనారోగ్య పరిస్థితులు, చాలీచాలని ఆదాయంతో కుటుంబ పోషణ సైతం కష్టంగా మారింది. ఇదే సమయంలో జీవనాన్ని వృద్ధి చేసుకునేందుకు వేస్ట్ పిక్కర్లకు సాయం అందిస్తున్న డిబిఆర్‌సి సహకారంతో మూడు చక్రాల బల్లబండి అందుకున్నారు. రోజంతా ఏరుకున్న చెత్తను భుజాలమీద మోసే భారం లేకుండా మూడు చక్రాల బల్లబండిని వినియోగించుకుంటున్నారు. అంతేకాక స్క్రాప్ షాప్‌ల వద్దకు సరుకు తీసుకువెళ్ళేందుకు, ఇటుకలు బాడుగకు కూడా మూడు చక్రాల బల్ల బండిని వినియోగించుకుంటూ కుటుంబ పోషణకు అవసరమైన ఆదాయాన్ని పొందుతున్నారు. *

**మానికల కోటయ్య,** 32 సం॥లు భార్యతో కలిసి పశ్చిమ గోదావరి ఏలూరులోని తంగెళ్ళమూడిలో నివాసం ఉంటున్నారు. డంపింగ్ యార్డులో వ్యర్థాలను సేకరించి అమ్మడం, డ్రైనేజీలలో మురుగు తీయడం ద్వారా వచ్చిన ఆదాయమే వీరి జీవనాధారం. డ్రైనేజీ పూడికలు తీసే పనులకు వెళ్ళడం వలన కోటయ్య ఆరోగ్యం పాడయ్యింది. కొన్ని రోజులు అసలు పనికి కూడా వెళ్ళలేని పరిస్థితి. పనికి వెళ్ళకపోతే తినడానికి తిండి ఉండే పరిస్థితులు లేవు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు డిబిఆర్‌సి అందిస్తున్న బల్ల బండి సహకరిస్తుందని నమ్మిన కోటయ్య బల్ల బండిని తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం డ్రైనేజి పనులకు వెళ్ళకండా సమీప స్క్రాప్ షాప్‌కు సరుకు (వ్యర్థాలను) చేరవేస్తూ రవాణాకి వచ్చిన అద్దె డబ్బులతో అనారోగ్యానికి దూరంగా ఉంటూ మెరుగైన ఆదాయం సంపాదించుకుంటున్నాడు. *



మానికల కోటయ్య



మేకల వెంకట రమణమ్మ
మణికేశ్వరం గ్రామం



మేకల అంజలి
మణికేశ్వరం గ్రామం



ముప్పాళ్ళ, గుంటూరు జిల్లా


లింగపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

# ఆర్థిక సంక్షేమానికై ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

**వ్యవసాయం రంగంలో ఆహార ధాన్యాల “ఉత్పత్తి”కి ప్రాముఖ్యత ఎక్కువ. అయితే మంచి ఉత్పత్తి సాధించేందుకు అవసరమయ్యే ఎరువులు, రసాయనాలకూ ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి పనివిధానం, పనిముట్లు, అవసరమైన ఎరువులు విషయంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన మరియు అధిక దిగుబడి సాధించడంలో ప్రకృతి వ్యవసాయ మార్గాలదే పైచేయి. పైగా ఎటువంటి రసాయన అవశేషాలు లేని సహజ/సేంద్రీయ ఆహార ఉత్పత్తులకు డిమాండ్ మరియు కొనుగోలు ధర కూడా అధికంగా ఉండడం రైతులకు కలిసొచ్చే అంశం. ఈ క్రమంలో ఆర్థిక సంక్షేమానికై ప్రకృతి వ్యవసాయం చేయడం రైతులకు అన్నివిధాలా అనుకూలం. ఇదే విషయాన్ని రైతులకు తెలియజేసి వారిని ఆర్థిక సంక్షేమం వైపు పయనించేలా చేసేందుకు డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ రైతులకు ప్రకృతి/సుస్థిర వ్యవసాయ పద్ధతులపై మండల స్థాయి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.**


ఈ అవగాహనా కార్యక్రమాలలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని ఎస్సీ ఎస్టీ రైతులకు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే లాభాలను వివరించడం జరిగింది. పంటలకు రసాయన ఎరువులను ఎక్కువగా వినియోగించడం వలన ఆహార ఉత్పత్తుల నాణ్యత తగ్గిపోవడంతో పాటు భూసారం కూడా క్షీణిస్తుందని, అయితే ప్రకృతి వ్యవసాయం సహజ/సేంద్రీయ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారాన్ని పరిరక్షిస్తూ అధిక దిగుబడి సాధించవచ్చని తెలియజేయడం జరిగింది మరియు సంవత్సరం పొడుగునా పొలాల్లో ఒకేరకమైన పంటని కాకుండా పంటమార్పిడి వ్యవసాయం ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తూ నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని వివరించడం జరిగింది.

అంతేకాక తక్కువ ఖర్చుతో సహజ ఎరువులతో తయారు చేసుకోగలిగే జీవామృతం, కషాయాలు, ఆవుమూత్రం,



కురిచేడు, ప్రకాశం జిల్లా


నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



అచ్చంపేట, గుంటూరు జిల్లా



పెదవేగి, పశ్చిమ గోదావరి జిల్లా

ఆవుపేడ వంటి సహజ ఎరువుల తయారీ మరియు పంట పొలాలకు సహజ ఎరువుల్ని ఏవిధంగా ఏయే సమయాల్లో ఎంత మోతాదులో వినియోగించాలనే మెళకువలను కూడా ఈ కార్యక్రమాలలో తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంతో పాటుగా పశువుల పెంపకం, విత్తన తయారీ మొదలైన వ్యవసాయ అనుబంధ పనుల ద్వారా సమీకృత ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఆదాయం సంపాదించవచ్చని వివరించి చెప్పడం జరిగింది.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న క్రాప్ ఇన్స్యూరెన్స్, ఈ-క్రాప్ బుకింగ్ మరియు పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు కల్పిస్తున్న సేవలను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది.

గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలలో డిబిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్లు మరియు కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాలలో స్థానిక మండల, గ్రామస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని దాదాపు 17 మండలాల్లోని 1000 మంది ఎస్సీ ఎస్టీ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది.



దర్శి, ప్రకాశం జిల్లా




తడికెలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా



అద్దంకి, ప్రకాశం జిల్లా

గుంటూరు




# బాలల మహోత్సవం

## అక్షరమే ఆయుధం

**– కావటి మనోహర్‌నాయుడు,** మేయర్, గుంటూరు

**తరతరాలుగా చెత్త సేకరణే ఆదాయ వనరుగా కలిగి నేటికీ చాలీచాలని సంపాదనతో దుర్భరంగా బ్రతుకులు వెళ్ళదీస్తున్న వేస్ట్ పిక్కర్ల కుటుంబాలలోని పిల్లలు చక్కగా చదువుకుని అక్షరమే ఆయుధంగా మలచుకుని అభివృద్ధిని సాధించాలని గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. డిసెంబర్ 21, 2021న గుంటూరులోని రెవెన్యూ భవన్‌నందు డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల మహోత్సవం-2021లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

ఎన్నో సం॥లుగా చెత్త ఏరుకోవడం తప్ప వేరే వృత్తి తెలియక, ప్రభుత్వ గుర్తింపూ లేకపోవడంతో వేస్ట్ పిక్కర్ల కుటుంబాలలోని పిల్లల బాల్యం సైతం చెత్తలోనే ముగుస్తుండడం ఎంతో బాధాకరమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మార్పుకై డిబిఆర్‌సి ఏర్పాటుచేసిన అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లకు రోజు క్రమశిక్షణతో హాజరవుతున్న పిల్లలంతా ఎట్టి పరిస్థితుల్లోను చదువును విడిచిపెట్టవద్దని సూచించారు.

డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికై కృషిచేస్తున్న డిబిఆర్‌సి సేవలు ప్రతిఒక్కరూ సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా పిల్లలు చెడు అల వాట్లకు బానిస కాకుండా, మంచి విద్యాబుద్ధులు అలవర్చుకునేందుకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలని కోరారు. ప్రభుత్వం అనేక సౌకర్యాలతో పిల్లలకు అందిస్తున్న ఉచిత నిర్బంధ విద్యను ప్రతిఒక్కరూ వినియోగించుకుని జీవన ప్రమాణాల అభివృద్ధికై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లలోని బాలబాలికలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చదువు యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యం, పరిశుభ్రత, మంచి అలవాట్లు, బాల్య వివాహాలు, మద్యపానం వలన కలిగే నష్టాలను గూర్చి పప్పెట్‌షో ద్వారా పిల్లలందరికీ చక్కగా వివరించడం జరిగింది. అనంతరం స్థానిక దాతల సహకారంతో 100 మంది బాల బాలికలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది.




**ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రతినిధులు చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, జె. నాగలక్ష్మి, బి. రమణమూర్తి, జాన్‌కెన్నడి, జిల్లా కో-ఆర్డినేటర్లు, సిటీ కో-ఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్లు, అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్ల టీచర్లు మరియు వేస్ట్ పిక్కర్ల పిల్లలు, పెద్దలు దాదాపు 150 మంది పాల్గొన్నారు.** *



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

గుంటూరు



# వ్యవసాయ అనుబంధ సాంకేతిక ఎగ్జిబిషన్ సందర్శన

రోజురోజుకీ పెరుగుతున్న సాంకేతికతతో పాటుగా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు కూడా పెరుగుతుండడంతో ఉత్తమ నిర్వహణ విధివిధానాల గురించి రైతులను చైతన్యపర్చాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ గుంటూరు 'లాం' లోని ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 17, 18, 19, 2021 మూడు రోజులపాటు వ్యవసాయ అనుబంధ సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించడం జరిగింది.

ఈ సదస్సులో భాగంగా రెండు రోజులపాటు వ్యవసాయ రంగంలో ఉపయోగపడే సాంకేతిక పరికరాల ప్రదర్శనతో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌లో ఆధునిక వ్యవసాయ పరికరాలు, ఉత్పత్తి అనంతరం ప్రాసెసింగ్‌కు అవసరమయ్యే టెక్నాలజీ పురోగతి, వ్యవసాయ యాంత్రీకరణ కేటగిరిలో ట్రాక్టర్లు, మైక్రో ఇరిగేషన్ పరికరాలు మరియు కంబైన్డ్ హార్వెస్టింగ్ మెషిన్‌ల యొక్క ఆధునిక మోడల్స్‌ను ప్రదర్శించడం జరిగింది. వివిధ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ పరికరాలతో కూడిన ఒక స్టాల్ కోల్డ్ స్టోరేజీలలో ఉపయోగించే కొన్ని అత్యాధునిక టెక్నాలజీని రైతులకు ఈ ఎగ్జిబిషన్ ద్వారా వివరించడం జరిగింది. అధిక దిగుబడి సాధించుటకు కొత్త రకం వంగడాల వినియోగం, ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో ఏయే పంటలు వేసుకుంటే అధిక దిగుబడి పొందవచ్చు అనే అంశాలపై అవగహన కల్పించడం జరిగింది.

**ఈ విజ్ఞాన సదస్సుకు డిబిఆర్‌సి ప్రతినిధులు, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల నుండి 31 మంది ఎస్సీ, ఎస్టీ రైతులు పాల్గొనడం జరిగింది.**



ప్రదర్శనలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ రైతులు

కోవిడ్ మరియు లాక్‌డౌన్ సమయంలో ప్రభుత్వం నుండి స్కాలర్‌షిప్‌లు అందక ఎదుర్కొన్న సవాళ్ళను వివరిస్తున్న పాల్గొన్న విద్యార్థులు.



# దళిత గిరిజన విద్యార్థులకు ఉత్నత విద్యావకాశాలు- బడ్జెట్ కేటాయింపులు

**రాష్ట్ర సదస్సు నివేదిక**

**దళిత గిరిజన** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు ఎండమావిగా మారాయని జాతీయ మానవ హక్కుల ప్రచారోద్యమం జాతీయ ప్రధాన కార్యదర్శి బీనా పల్లికల్ అన్నారు. నవంబర్ 8, 2021న గుంటూరు అరండల్‌పేట లోని హోటల్ రాయల్‌పార్క్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్, జాతీయ దళిత మానవ హక్కుల ప్రచారోద్యమం సంయుక్తంగా నిర్వహించిన **"దళిత గిరిజన విద్యార్థులకు ఉత్నత విద్యావకాశాలు- బడ్జెట్ కేటాయింపులు"** అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు.

బీనా పల్లికల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల నుండి వచ్చి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చేయూతనందించేందుకు అందిస్తున్న స్కాలర్‌షిప్‌లకు రానురాను బడ్జెట్ కేటాయింపు తగ్గిపోతుండడం ఆయా వర్గాలకు విద్యను దూరం చేయడమేనని అభిప్రాయపడ్డారు. కోవిడ్ విపత్కర పరిస్థితులలో ఆన్‌లైన్ క్లాసుల ద్వారా విద్య అందుబాటులోనికి వచ్చినప్పటికీ కంప్యూటర్, మొబైల్‌ఫోన్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్లు వంటివి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ఎంతోమంది దళిత గిరిజన విద్యార్థుల ం విద్యకు దూరం అవ్వాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఉండేందుకు మరియు జాతీయస్థాయిలో దళిత గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వం విధి విధానాలు, కార్యక్రమాల రూపకల్పన జరగాలని కోరారు.

NCDHR **అడ్వకసీ కో-ఆర్డినేటర్ ఆదికాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు కేటాయించే బడ్జెట్‌ను గూర్చి వివరించారు.** కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దేశంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ అమలు కుంటుపడుతుండడం విచారకరమని అన్నారు. మరియు ఎస్సీ, ఎస్టీలు విదేశీ విద్యను అభ్యసించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం సైతం అమలుకు నోచుకోకపోవడంతో దళిత గిరిజన విద్యార్థుల పరిస్థితి ఇంకా అధ్వానంగా మారిందని వివరించారు.

**ప్రస్తుత సమాజంలో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలను రూపుమాపేందుకు బలమైన నాయకత్వం అవసరమని ఆసియా దళిత హక్కుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్. పాల్‌దివాకర్ అన్నారు.**



బీనా పల్లికల్



ఆదికాంత్



పాల్‌దివాకర్



నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




కోవిడ్ సమయంలో దళిత గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కొన్న సవాళ్ళపై జాతీయ స్థాయిలో నిర్వహించిన అధ్యయన నివేదిక ఆవిష్కరణ



ఇందుకోసం విద్యార్థి సంఘాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని అభిప్రాయపడ్డారు. హక్కుల్ని పరిరక్షించుకునేందుకు, అభివృద్ధి సాధించేందుకు విద్యార్థులు చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య దళిత ఆదివాసీ విద్యార్థుల హక్కని అభివర్ణించారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి అవసరమైన విధానాలు రూపొందించి అమలుచేయడం ప్రభుత్వాల బాధ్యత అని, అయితే విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కావడం వలన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యావకాశాలు సన్నగిల్లుతున్నాయని అన్నారు. జాతికి జరుగుతున్న అవమానాలు, వివక్షత రూపుమాపడం ఆయా వర్గాలలోని యువత ఉన్నత విద్యావకాశాలు సాధించడం ద్వారానే సాధ్యమౌతుందని వివరించారు.



వినయకుమార్

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు పొందుకోవడంలో ఎదుర్కొంటున్న సమస్యలు, లాక్‌డౌన్ సమయంలో ఎదురైన ఇబ్బందులను వివరించడం జరిగింది. **ఈ సదస్సును NCDHR రాష్ట్ర కో-ఆర్డినేటర్ పి. చిట్టిబాబు, డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ సమన్వయం చేశారు. డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్, DBSU రాష్ట్ర సహాయ కార్యదర్శి సాల్మాన్‌పాల్, అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి. రమణమూర్తి, డిబిఆర్‌సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 11 జిల్లాల నుంచి 143 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.**

## ప్రతిపాదనలు

1. అన్ని రెవిన్యూ డివిజన్లలో ఎస్సీ, ఎస్టీ బాలికల కోసం రెసిడెన్షియల్ కళాశాలల నిర్మాణం కొరకు బడ్జెట్‌ను కేటాయించాలి.

2. అన్ని జిల్లా కేంద్రాలలో ఎ.పి. స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయాలి.

3. ప్రైవేట్ యూనివర్సిటీలలో ఇంజనీరింగ్ కోర్సుల కోసం కన్వీనర్ కోటా తీసుకువచ్చినట్లే, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు కూడా కన్వీనర్ కోటా పెట్టి వాటిలో అడ్మిషన్ పొందిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి.

4. రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్ వంటి పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రారంభించి కనీసం 100 మంది విద్యార్థులకు ఫెలోషిప్ అందించాలి.

5. స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపి, విద్యార్థులందరూ సకాలంలో స్కాలర్‌షిప్‌లు పొందేలా చూసేందుకు ప్రతి కాలేజీలో ఒక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి.

6. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు కాస్మోటిక్స్ మరియు ఇతర అవసరాల నిమిత్తం ఇచ్చే స్కాలర్‌షిప్‌లను నెలవారీగా అందించాలి.

7. ప్రకృతి విపత్తులు/విధ్వంసాల కారణంగా కుటుంబం/ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు దీర్ఘకాల ఆర్థిక సహాయం అందించాలి.

8. ఇంటర్నెట్, లాప్‌టాప్ మరియు ఆన్‌లైన్ లైబ్రరీ వంటి సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లను అందించాలి మరియు దూరదర్శన్, యూట్యూబ్ వంటి మాధ్యమాల ద్వారా ఆన్‌లైన్ తరగతులు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలి. *

# ప్రభుత్వ సంక్షేమ, ఆర్థికాభివృద్ధి పథకాలపై

## జిల్లాస్థాయి అవగాహనా సదస్సులు

**దళిత గిరిజనులు, బలహీన వర్గాలు, ఇతర మైనార్టీ వర్గాలకు చెందిన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనాన్ని మెరుగు పరచుకునేందుకు ప్రభుత్వం ప్రకటించి అమలుచేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలపై కమ్యూనిటీలోని ప్రజలకు పూర్తి అవగాహనను అందించేందుకుగాను జిల్లా స్థాయిలోని సామాజిక కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ, ఆర్థికాభివృద్ధి పథకాలపై అవగాహనా సదస్సులను నిర్వహించింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.**



ప్రకాశం జిల్లా – దర్శి మండలం ఎంపిడీఓ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న దర్శి ఎంపీపీ గొల్లపాటి సుధారాణి, వేదికపై ఏంపీడీఓ శోభన్‌బాబు, డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కో–ఆర్డినేటర్ బి. రమణమూర్తి, ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ జాన్ కెన్నడి, జిల్లా కో–ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, కమ్యూనిటీ మొబిలైజర్ జి. నాగమణి


ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. – డా॥ బి.ఆర్. అంబేద్కర్




కృష్ణా జిల్లా విజయవాడలోని ఎంపీడీఓ ఆఫీసునందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి. సువర్ణరాజు, ఎంపీడీఓ. సునీత, ఎమ్పిపి. ప్రసన్నకుమారి, డిబిఆర్సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, డిబిఆర్సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్కుమార్ జిల్లా కో-ఆర్డినేటర్ పి. రమాదేవి తదితరులు



గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని సుందరయ్య విజ్ఞాన భవన్ నందు నిర్వహించిన సదస్సులో పాల్గొన్న కార్యకర్తలు ప్రతినిధులు




పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు లోని సిఐటియు. భవన్ నందు నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఎస్. జిల్లా కో-ఆర్డినేటర్ జ్యోతి, డిబిఆర్సి డాక్యుమెంటేషన్ కో-ఆర్డినేటర్ బి. రమణమూర్తి, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ జాన్ కెన్నడి. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఎమ్. అజయ్బాబు

# మహిళల హక్కులు - రక్షణ చట్టాల పై జిల్లాస్థాయి శిక్షణా శిబిరాలు



మహిళలపై దాడులు, అణచివేత రోజురోజుకి పెరిగిపోతున్న క్రమంలో మహిళలకు వారి సమస్యలపై పోరాడగలిగే నాయకత్వ లక్షణాలు అవసరం. ఈ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు ముందుగా మహిళలకు వారి హక్కులు, రక్షణ చట్టాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన ఎంతగానో ఉపయోగపడతాయి. మహిళలందరూ పోరాట స్ఫూర్తిని అలవర్చుకునేందుకు ప్రతి మహిళా ఒక గొప్ప నాయకురాలే అని తెలియజేస్తూ మహిళల సామాజిక పురోగతికి తోడ్పాటునందించే క్రమంలో భాగంగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో మహిళల హక్కులు, రక్షణ చట్టాలపై జిల్లాస్థాయి శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది.

### ఈ శిక్షణా తరగతులలో

- బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006
- గృహ హింస చట్టం, 2005
- వరకట్న నిషేధ చట్టం, 1961
- పని ప్రదేశంలో మహిళలపై వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం, 2013
- మహిళల అసభ్య ప్రాతినిధ్య నిషేధ చట్టం, 1986
- ది మెటర్నిటీ బెనిఫిట్ ఆక్ట్, 1961
- లింగ నిర్ధారణ (రద్దు) చట్టం, 1991
- ఆంధ్రప్రదేశ్ దిశా చట్టం, 2020

మొదలైన చట్టాలను గూర్చి విశదీకరించి, చట్టాల విధివిధానాలు, నిబంధనలు, ఉల్లంఘించిన వారికి పడే శిక్షలను వివరించడం జరిగింది. మహిళల సాధికారత మరియు స్వయం ప్రతిపత్తితో అభివృద్ధి సాధించే దిశగా వారిని ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణా కార్యక్రమాలలో స్థానిక మహిళా కార్యకర్తలు, నాయకురాళ్ళు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో జిల్లా కో-ఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో 200 మంది మహిళలు పాల్గొని హక్కులు, రక్షణ చట్టాలపై శిక్షణ పొందారు.



దర్శి

ప్రకాశం జిల్లా దర్శి పట్టణంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ ప్రెసిడెంట్ **సుధారాణి,** సచివాలయ గ్రామ సంరక్షణ కార్యదర్శి **మాధవి,** జిల్లా దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఛైర్మన్ **గురజాల రాజేశ్వరరావు,** డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సిహెచ్. **శామ్యూల్ అనిల్‌కుమార్,** డిబిఆర్‌సి ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ **జాన్ కెన్నడి,** ప్రకాశం జిల్లా కో-ఆర్డినేటర్ డి. **రాజేశ్వరరావు** తదితరులు


నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్


సత్తెనపల్లి

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని సుందరయ్య విజ్ఞాన భవన్ నందు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్స్ **స్వర్ణకుమారి, కృష్ణకుమారి,** కట్టమూరు గ్రామ సర్పంచ్ **దార్ల ఏడుకొండలు,** డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి **అల్లడి దేవకుమార్,** జిల్లా కోఆర్డినేటర్ **ఎమ్. చిన్నప్ప,** కమ్యూనిటీ మొబిలైజర్ **ఎమ్. వెంకటరమణ** తదితరులు



ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని సి.ఐ.టి.యు. భవన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో W.I.S.E. C.E.O., **లక్ష్మీకుమారి,** డిబిఆర్‌సి ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ **సిహెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్,** డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ **బి. రమణమూర్తి,** జిల్లా కోఆర్డినేటర్ **సింగవరపు జ్యోతి** తదితరులు.


విజయవాడ

కృష్ణా జిల్లా విజయవాడ లోని రాజరాజేశ్వరీపేటలో నిర్వహించిన కార్యక్రమములోమ పాల్గొన్న లీగల్ అడ్వైజర్ **లక్ష్మి** దిశాయాప్ కౌన్సిలర్ **ప్రసన్న** జిల్లా కోఆర్డినేటర్ **జామి రమాదేవి** సిటి కోఆర్డినేటర్ **జి. ఝాన్సీ** తదితరులు



స్వర్ణభారతి నగర్

# అంతర్జాతీయ

ఆడపిల్ల అంటే ఆటబొమ్మ కాదు తానొక అద్వితీయ శక్తి. అటువంటి ఆడపిల్లల్ని ఎటువంటి వివక్షక తావులేకుండా గౌరవం, గుర్తింపు, స్వేచ్ఛ, సమానత్వం చేకూర్చగలిగినప్పుడే ప్రస్తుత మన నాగరికతకు సరైన అర్థం ఉంటుంది. అయితే బాలికల పట్ల చిన్నచూపు, వారిపై హింస, దాడులు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో మార్పు తీసుకువచ్చేందుకు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సమాజం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఐక్యరాజ్యసమితి 2012 లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రకటించింది. లింగ సమానత్వం మరియు మహిళా సాధికారత సాధించే లక్ష్యంతోటి ప్రతి సం॥ అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది.




పెదపాడు



ప్రపంచ జనాభాలో సగం మంది ఆడపిల్లలు, మహిళలే ఉన్నారు. అందువలన సమాజ అభివృద్ధికి బాలికలు, మహిళల పురోగతిని వేగవంతం చేయడం ఎంతో అవసరం. వారికి సరైన విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, మెరుగైన ఉపాధి అవకాశాలు, హింస మరియు వివక్ష లేని వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అంశాలు. ఇదే విషయాన్ని ప్రభుత్వం, సమాజం దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నంలో భాగంగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో "ఆడపిల్లల్ని పుట్టనిద్దాం-బతకనిద్దాం! చదవనిద్దాం-ఎదగనిద్దాం!!"

అనే నినాదంతో అక్టోబర్ 7 నుండి 12వ తేదీ వరకు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ప్రచారోద్యమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారోద్యమంలో భాగంగా క్షేత్రస్థాయిలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల్ని తెలుసుకునేందుకు డిబిఆర్‌సి పని ప్రాంతాలలోని కమ్యూనిటీ నివాస ప్రాంతాల ం మరియు పాఠశాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆడపిల్ల చదవు కుటుంబానికి, సమాజానికి ఏవిధంగా తోడ్పడుతుందో వివరించి ఎటువంటి వివక్షత చూపకుండా ఆడపిల్ల చదువును ప్రోత్సహించాలని, చిన్నతనంలో పిల్లలకు పెళ్ళిళ్ళు చేయవద్దని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. ఆడపిల్లలకు గల హక్కులు మరియు ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న రక్షణ చట్టాలను గూర్చి అవగాహన కల్పించి వాటిని చక్కగా వినియోగించుకుని అభివృద్ధి సాధించాలని సూచించడం జరిగింది. ఆపదల్ని, దాడులు, మానసిక, లైంగిక వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని వెంటనే తల్లిదండ్రులు మరియు స్థానిక పోలీసు అధికారులకు తెలియజేయాలని వివరించడం జరిగింది. బాలికల సంరక్షణకై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ



# ...య బాలికా దినోత్సవం




సత్తెనపల్లి

నందిగామ

అద్దంకి

దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

దర్శి




ఏలూరు





విజయవాడ

చూపాలని వివరించి పిల్లలకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ పై అవగాహన కల్పించడం జరిగింది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, బాలికల హక్కులని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి బాలికల ఎదుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తూ మహిళా సాధికారతకు ముందుకు రావాలని నినాదాలతో ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ✸

**డిబిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్లు, సిటీ కో-ఆర్డినేటర్లు మరియు కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో స్థానిక కార్పోరేటర్లు, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా సంరక్షణ అధికారులు, సర్పంచ్‌లు, పాఠశాల టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు మరియు దాదాపు 3 వేల మంది బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.**

## సహజ వ్యవసాయ పద్ధతిలో పెరటి తోటల అభివృద్ధిపై

# రైతులకు శిక్షణ, పండ్ల మొక్కలు మరియు కూరగాయ విత్తనాల ఉచిత పంపిణీ



కొవ్వలి, పశ్చిమ గోదావరి జిల్లా


వెలుగువారిపాలెం, ప్రకాశం జిల్లా

**పెరటి తోటలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా డిబిఆర్‌సి పని ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు దాదాపు 1300 మందికి 11 రకాల కూరగాయల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.**



భట్లూరు, గుంటూరు జిల్లా



పెద్దవరం, ప్రకాశం జిల్లా



# ఆర్థిక, సామాజిక అభివృద్ధే వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార సంఘం యొక్క లక్ష్యం

– సి. హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్, డిబిఆర్‌సి

**నగరంలోని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారి జీవన పరిస్థితులలో మార్పుకై కృషిచేస్తూ వారి సామాజిక ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా "వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ గుంటూరు" పనిచేస్తుండడం శుభ పరిణామమని కో–ఆపరేటివ్ సిఇఒ శామ్యూల్ అనిల్‌కుమార్ అన్నారు.**

అక్టోబర్ 21, 2021న గుంటూరు లోని జాషువ విజ్ఞాన కేంద్రంలో కో–ఆపరేటివ్ సొసైటి ప్రెసిడెంట్ పాలపర్తి అక్కమ్మ అధ్యక్షతన నిర్వహించిన 3వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దాదాపు 430 మంది వేస్ట్ పిక్కర్లు సభ్యులుగా చేరి పొదుపులు చేసుకోవడం, అత్యవసర సమయాల్లో లోన్లు పొందడం వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికి సూచనగా ఉందని విరించారు. ఇదే పట్టుదలతో సభ్యులందరూ అభివృద్ధి సాధించే దిశగా సాగాలని పిలుపునిచ్చారు.

డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడిదేవకుమార్ మాట్లాడుతూ సహకార సంఘంలోని సభ్యులందరూ సంఘం అందిస్తున్న సేవలను స్వయంప్రతిపత్తికై వినియోగించుకుని జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని సూచించారు. తీసుకున్న లోను డబ్బులు సక్రమంగా సమయానికి చెల్లిస్తూ, సంఘం సహకారంతో ప్రత్యామ్నాయ జీవనోపాధులను ప్రారంభించిన తోటి సభ్యులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సహకార సంఘం ద్వారా లబ్ధిపొందిన వేస్ట్ పిక్కర్లు మిగిలిన వేస్ట్ పిక్కర్లకు సంఘంలో చేరడం వలన చేకూరే ప్రయోజనాలను వివరించి సభ్యులుగా చేరేందుకు ప్రోత్సహించాలని అన్నారు.

సహకార సంఘం ప్రెసిడెంట్ పాలపర్తి అక్కమ్మ మాట్లాడుతూ సంఘంలో సభ్యులుగా చేరడం వలన ఆర్థిక సహకారంతో పాటుగా సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు కూడా అనేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా వేస్ట్ పిక్కర్లు అభివృద్ధి సాధించేందుకు అన్ని విధాలుగా సహకార సంఘం కృషి చేస్తుందని వివరించారు. సాధారణ వేస్ట్ పిక్కర్ స్థాయి నుండి డిబిఆర్‌సి సహకారంతో పారిశుధ్య కార్మికురాలిగా మున్సిపాలిటీలో ఉపాధి పొందడంతో ఆర్థికంగా మెరుగైన స్థితికి చేరుకోవడంతోపాటుగా కో–ఆపరేటివ్ సొసైటిలో సభ్యురాలిగా చేరి ప్రెసిడెంట్‌గా ఉండే స్థాయికి చేరుకోవడంలో తను అభివృద్ధిచేసుకున్న నాయకత్వ లక్షణాలను గూర్చి వివరించి సంఘంలోని సభ్యులందరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

సహకార సంఘం ట్రెజరర్ డేరంగుల సీతమ్మ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో వడ్డీ వ్యాపారుల దగ్గర ఎక్కువ వడ్డీలకు డబ్బు అప్పు తెచ్చుకుని తిరిగి చెల్లించలేక ఇబ్బందిపడే వేస్ట్ పిక్కర్లకు ఈ సహకార సంఘంలో సభ్యత్వం పొందడం వలన అప్పులబారిన పడకుండా ఉండే అవకాశం ఉంది. అదేవిధంగా వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కూడా అందించడంలో సహకార సంఘం కృషి చేస్తుంది. కాబట్టి సభ్యులందరూ చుట్టుపక్కల ప్రాంతాలలోని వేస్ట్ పిక్కర్లను సభ్యులుగా చేరేందుకు ప్రోత్సహించాలని కోరారు.

సహకార సంఘం సూపర్‌వైజర్ బందెల రమేష్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహకార పొదుపు మరియు పరపతి సంఘం లి॥ గుంటూరు నందు నగరంలో దాదాపు 430 మంది సభ్యులుగా చేరి నెలవారీ పొదుపులు చేసుకోవడం మంచి పరిణామమని అన్నారు. నెలవారీ పొదుపులు చేసుకుంటూ సహకార సంఘం ద్వారా లోన్లు పొంది ప్రత్యామ్నాయ జీవనోపాధుల వైపు వెళ్ళి ఆర్థిక స్థితి మెరుగు పరచుకునేందుకు ముందుకు వచ్చారని వివరించారు. అదేవిధంగా పొదుపులు, లోన్లుతో పాటుగా సహకార సంఘాన్ని నడిపించడంలో వేస్ట్ పిక్కర్లే భాగస్వాములుగా ఉండడం వారి నైపుణ్యాలను పెంపొందించుకుని నాయకులుగా మారేందుకు సహకరిస్తుందని తెలియజేశారు.

**ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రతినిధులు జూలపల్లి మంజుల, వడ్డే రవితేజ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులు మొత్తం 50 మంది పాల్గొన్నారు.**

# న్యాయ విజ్ఞాన సదస్సు

తెనాలి




సదస్సులో పాల్గొన్న వేస్ట్ పిక్కర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఒకటవ అదనపు కోర్టు సివిల్ జడ్జి **ఎం.డి. రహ్మతుల్లా**

**తరాలుగా పర్యావరణ పరిరక్షణలో పరోక్షంగా కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నుండి గుర్తింపు లేక, సమాజం నుండి గౌరవం, ఆదరణ పొందలేక నిరాశతో బ్రతుకులు వెళ్ళదీస్తున్న వేస్ట్ పిక్కర్లను ఒక వేదిక మీదకు తెచ్చి వారికి గల హక్కులు, అవకాశాలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గూర్చి వివరించి చైతన్యపరచేందుకు తెనాలిలోని ఏపి స్టేట్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ హాలు నందు అక్టోబర్ 16, 2021న డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేస్ట్‌పిక్కర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.**

ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఒకటవ అదనపు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. రహ్మతుల్లా గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఎటువంటి గౌరవం, గుర్తింపు లేనివారుగా పరిగణింపబడుతున్న వేస్ట్ పిక్కర్లు సమాజంలోని ఇతరులతో సమానులేనని, భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కులు పొందేందుకు, ప్రభుత్వ సంక్షేమ, రక్షణ పథకాలను వినియోగించుకునేందుకు సమాన అర్హులని వివరించారు. అవగాహనాలేమితో అభివృద్ధికి దూరంగా జీవనం కొనసాగిస్తున్న వేస్ట్ పిక్కర్లకు తమ హక్కులు, చట్టాల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో డిబిఆర్‌సి, మండల న్యాయసేవ కమిటి కలిసి నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా వేస్ట్ పిక్కర్లు చైతన్యవంతులయ్యి జీవన ప్రమాణాల మెరుగుదలవైపు పయనించాలని కోరారు. మరియు అక్షరాస్యత అభివృద్ధికి తొలిమెట్టు అని వివరించి వేస్ట్ పిక్కర్లందరూ తమ పిల్లల్ని చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

తెనాలి ఎస్సై ఎం. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు స్థిరమైన వసతి లేకపోవడంతో రోడ్ల ప్రక్కన ఫుట్‌పాత్‌లు, పోరంబోకు స్థలాలలో తాత్కాలిక గుడారాలలో నివసిస్తుండడం వలన మహిళా వేస్ట్ పిక్కర్లు ఎదుర్కొనే ఇబ్బందులు అనేకం కావున వారికి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని గూర్చి వివరించి అవగాహన కల్పించారు. వేస్ట్‌పిక్కర్లు, మహిళలు, బాలికలు ఇటువంటి ఇబ్బందుల్ని ఎదుర్కొనే సమయాలలో తనవంతు పూర్తి సహకారాన్ని అందించి తక్షణ రక్షణ కల్పిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు వెనుకాడవద్దని, హక్కులు, అవకాశాల్ని వినియోగించుకుని సమస్య పరిష్కారానికి ముందుకు కదలాలని సూచించారు.



కె.సి. బసవయ్య, న్యాయవాది



ఎం. ఉమామహేశ్వరరావు, ఎస్సై

డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చుక్కాశామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు లేకపోవడంతో వేస్ట్ పిక్కర్లు నేటికీ సమాజం నుండి ఛీత్కరింపుల్ని ఎదుర్కోవలసి వస్తుండడం బాధాకరమన్నారు. అయితే వేస్ట్ పిక్కర్లూ తమ అలవాట్లు, పనివిధానంలో మార్పులు చేసుకుని నైపుణ్యం సాధించడం ద్వారా గౌరవం, గుర్తింపు పొందడం సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడు తలవంచుకుని భరించడం మాని నోరుతెరచి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోగలిగే సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో న్యాయవాది కె.సి. బసవయ్య, న్యాయవాది ఓబుల్‌రెడ్డి, పి. జగన్‌జీవరావు, పారాలీగల్ వాలంటీర్ ఎస్.కే. మొహిద్దీన్, డిబిఆర్‌సి ప్రతినిధులు బందెల రమేష్, వడ్డే రవితేజ మరియు తెనాలిలో వివిధ ప్రాంతాల నుండి 70 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. *

నీ బానిసత్వాన్ని నీవే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడి మీదగానీ, మహానుభావుల మీదగానీ ఆధారపడవద్దు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ఎస్సీ, ఎస్టీ రైతులకు మరియు ప్రభుత్వ అధికారులకు మధ్య ముఖాముఖి కార్యక్రమాలు

రైతులు, మత్స్యకారుల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేస్తోన్నప్పటికీ సరైన అవగాహన లేక కొందరు, అవగాహన ఉన్నప్పటికీ అవసరమై గుర్తింపు కార్డులు లేకపోవడం, పేర్లు తప్పుగా ఉండడం మొదలైన కారణాల వలన అర్హులైనప్పటికీ ఎంతోమంది రైతులు, మత్స్యకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందలేక ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు మరియు కమ్యూనిటీ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ రైతులు, మత్స్యకారులకు ప్రభుత్వ అధికారులతో జిల్లాస్థాయి ముఖాముఖి కార్యక్రమాలను ఏర్పాటుచేసింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.

ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొన్న వ్యవసాయశాఖ అధికారులు రైతు భరోసా కేంద్రాల సేవలను వివరించారు. ఆర్‌బీకే సెంటర్ల ద్వారా అవసరమైన సమాచారం పొందవచ్చుని మరియు ప్రతి రైతు ఆర్‌బీకే సెంటర్లలో పంట వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన రైతులకు 50 శాతం రాయితీతో ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలు, మొక్కల్ని అందిస్తుందని తెలియజేశారు. పంటమార్పిడి, మైక్రో ఇరిగేషన్ పద్ధతుల ద్వారా ఉపయోగాలను వివరించి రైతులు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడడం ద్వారా ప్రభుత్వం డ్రిప్పులు, స్ప్రింకర్లు మొదలైన యంత్ర పరికరాలను పొంది తమ పనిని సులభతరం చేసుకోవచ్చుని సూచించారు.

అదే విధంగా రైతులు వ్యవసాయంతో పాటు చేపలు, గొర్రెలు, తేనెటీగలు, పుట్టగొడుగులు, ఆవులు, కోళ్ళపెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందేలా ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలియజేశారు. రైతులు రసాయన ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులను వినియోగించడం ద్వారా నాణ్యమైన, అధిక దిగుబడి ఉత్పత్తులను పొందవచ్చుని అదేవిధంగా ఉద్యానవన పంటలపై కూడా ఎస్సీ ఎస్టీ రైతులు దృష్టి సారించాలని సూచించారు.

మత్స్యశాఖ అధికారులు పాల్గొని గిరిజన మత్స్యకారులకు చేపపిల్లల పెంపకం, వలలు, మోటారు సైకిళ్ళు, ఐస్ బాక్సులు మొ॥ వాటికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. లైసెన్సులు లేని మత్స్యకారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని, లైసెన్సులు కలిగి ఉండడం వలన స్వేచ్ఛగా చేపలు పట్టుకునేందుకు వీలుంటుందని సూచించడం జరిగింది. అదేవిధంగా ఉత్పతి సంఘాలుగా ఏర్పడినట్లయితే మత్స్యకారులు తాము పట్టిన చేపలను మధ్యవర్తులకు అమ్మనవసరం లేకుండా మార్కెట్‌లో స్వయంగా చేపలను అమ్ముకునేందుకు వీలుగా ప్రభుత్వం సహకరిస్తుందని తెలియజేశారు. సంఘంలో సభ్యులుగా ఉండడం వలన ప్రభుత్వం నుండి ప్రమాద భీమా కూడా వస్తుందని వివరించడం జరిగింది.

గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో జిల్లా కో-ఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, రైతులు, మత్స్యకారులు 200 మంది పాల్గొన్నారు. *



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి. ఆర్. అంబేద్కర్




అద్దంకి మండలం వెలుగు కార్యాలయాలలో నిర్వహించిన ముఖాముఖిలో
రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న అద్దంకి ఉద్యానవన శాఖ సంచాలకులు పి. ఆదిరెడ్డి




విజయవాడ వైఎస్సార్ కాలనీలో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్న ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఎఫ్.డి.ఒ. లెనిన్, గిరిజన సంక్షేమశాఖ ఎ.టి.డబ్ల్యు.ఒ. ఎమ్. ఫణిదూర్జటి, సచివాలయం అడ్మిన్ శ్రీధర్ తదితరులు




సత్తెనపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ముఖాముఖిలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఎ.డి.ఎ. కె. అమలకుమారి, వేదికపై ప్రకృతి వ్యవసాయ శాఖాధికారులు శైలజ, వీరకుమారి, డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కో-ఆర్డినేటర్ రమణమూర్తి తదితరులు




పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని సి.ఐ.టి.యు. హాలు నందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సుస్థిర వ్యవసాయశాఖ ఎ.డి. నూకరాజు, డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కో-ఆర్డినేటర్ రమణమూర్తి, జిల్లా కో-ఆర్డినేటర్ జ్యోతి, కమ్యూనిటీ మొబిలైజర్ జి. ఝాన్సీరాణి తదితరులు.



# రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**బ్రిటీష** పీడిత ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం సాధించి స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న భారతదేశం దేశంలోని అన్ని మతాలు, తెగల, దళిత గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, ప్రజలందరూ సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని కలిగి ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఎన్నో శ్రమలకోర్చి డా॥ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో డ్రాఫ్టింగ్ కమిటి 2 సం॥ల 11 నెలల 17 రోజులలో పూర్తిచేసి భారత రాజ్యాంగాన్ని అందించారు. ఈ రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న ఆమోదించి భారత ప్రభుత్వం 2015 సం॥లో నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.

రాజ్యాంగం అమలులోకి వచ్చి 72 సం॥లు అయిన సందర్భంగా దేశంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ ప్రాధాన్యతను తెలుసుకొని, రాజ్యాంగంలో మనం నిర్వచించుకున్న అనేక చట్టాలు, నియమ నిబంధనల అమలుకు కృషి చేయవలసిన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని నవంబర్ 26, 2021 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహనా కార్యక్రమాలను నిర్వహించింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.

ఈ కార్యక్రమాలలో భాగంగా నవభారత నిర్మాణానికి ప్రధాన వనరులైన విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ పీఠికను అందజేసి భారత రాజ్యాంగం యొక్క విశిష్ఠతను వివరించడం జరిగింది. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలలోని వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. 4 జిల్లాలలోని 13 ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 400 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనడం జరిగింది. వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటో, ప్రశంసాపత్రం, బహుమతులు అందజేయడం జరిగింది. **డిబిఆర్‌సి ప్రతినిధులతో సహా, స్థానిక కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.** ✸



**మారుమూడి విక్టర్‌ప్రసాద్,** ఛైర్మన్, ఎస్సీ కమిషన్, ఆంధ్రప్రదేశ్ గారిచే రాజ్యాంగ పీఠికపై డిబిఆర్‌సి ప్రచురించిన కరపత్రం ఆవిష్కరణ



**శ్రీపర్రు,** పశ్చిమ గోదావరి జిల్లా



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



**వివేక్ యాదవ్,** ఐ.ఎ.ఎస్., గుంటూరు జిల్లా కలెక్టర్
కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో డిబిఆర్‌సి ప్రచురించిన
కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వివేక్‌యాదవ్



**గురుకుల పాఠశాల,** గోళ్లపాడు, సత్తెనపల్లి



**ప్రభుత్వ పాఠశాల,** స్వర్ణభారతి నగర్



**తాళ్ళూరు,** ప్రకాశం జిల్లా



**ప్రభుత్వ పాఠశాల,** వైఎస్సార్ కాలనీ, విజయవాడ



# ప్రాథమిక గుర్తింపు రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ కల్పించిన హక్కు

**- అల్లడి దేవకుమార్,** రాష్ట్ర కార్యదర్శి, డిబిఆర్‌సి

**స్వేచ్ఛ, సమానత్వంతో పాటుగా ప్రాథమిక గుర్తింపు పొందడం భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ కల్పించిన సామాజిక హక్కని డిబి ఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు. డిసెంబర్ 15, 2021న ప్రకాశం జిల్లా అద్దంకి పట్టణంలోని గుంజివారిపాలెం గుండా గుండ్లకమ్మ నదికి వెళ్ళే దారిలో నాగసూరి ఆరామక్షేత్రం ఆనుకుని గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్ల కుటుంబాల్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ నేటికీ సమాజంలో గౌరవం, గుర్తింపు లేకుండా జీవిస్తున్న వేస్ట్ పిక్కర్ల సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆధార్, రేషన్, ఓటర్ కార్డు, కులధృవీకరణ మొదలగు గుర్తింపు కార్డులు లేక సంక్షేమ పథకాలను వినియోగించుకోలేక ఇబ్బంది పడుతున్న వేస్ట్ పిక్కర్లకు తగిన సహాయ సహకారాలందిస్తామని తెలియజేశారు.**

ఈ సందర్భనలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు పిల్లల్ని తమతోపాటు చెత్త ఏరుకునేందుకు తీసుకువెళ్ళకుండా పాఠశాలలకు పంపాలని కోరారు. ఉచిత నిర్బంద విద్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని పిల్లలు విద్యావంతులు కావాలని ఆయన సూచించారు.

కార్యక్రమం అనంతరం వేస్ట్ పిక్కర్లకు గుడిసెల మీద కప్పుకునేందుకు టార్పాలిన్ పట్టాలు, దోమతెరలు మరియు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కో-ఆర్డినేటర్ బి. రమణమూర్తి, జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, కమ్యూనిటీ మొబిలైజర్ నాగమణి, యానాది సేవాసంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆదినారాయణ, అమ్మ సోషల్ సర్వీసెస్ కన్వీనర్ శేషగిరి నాయుడు, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కమిటీ మెంబర్లు తాళ్లూరి కోటేశ్వరరావు, సూబ్బారావు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ✸



అద్దంకి, ప్రకాశం జిల్లా



నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



యడ్లలింగయ్య కాలనీ, తెనాలి

గుంటూరు జిల్లా తెనాలిలోని యడ్లలింగయ్య కాలనీ, కొలకలూరు ప్రాంతాలలో పూరిగుడిసెలలో నివాసం ఉంటున్న వేస్ట్ పిక్కర్లకు టార్పాలిన్ పట్టాలు, దోమతెరలు, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ స్థానిక న్యాయవాది బసవయ్య, ఏరియా కో-ఆర్డినేటర్ బందెల రమేష్, రవితేజ, సాయిచంద్ర.



దర్శి, ప్రకాశం జిల్లా

వేస్ట్ పిక్కర్లకు టార్పాలిన్ పట్టాలు, నిత్యావసరాలను పంపిణీ
చేస్తున్న కమ్యూనిటీ మొబిలైజర్ నాగమణి, దర్శి



# డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలపై ఫోటో ఎగ్జిబిషన్

**అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు ముందడుగు వేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కె. సునీత అన్నారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గరుకుల పాఠశాల ఆవరణంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలపై డి.బి.ఆర్.సి. ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు.**

అనంతరం పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో వర్చువల్ విధానంలో గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిర్వహించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కె. హర్షవర్ధన్, ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ సలహాదారు ఆకునూరి మురళి మాట్లాడారు. ఆయా జిల్లాల్లోని గురుకులాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ గురించి మాట్లాడారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్త జి. వెంకటరావు, గురుకులం ప్రిన్సిపల్ సి. శాంతి విశాల, ఉప ప్రిన్సిపల్ బి. సాల్మన్, సీనియర్ ఉపాధ్యాయులు పి. శాంతి సుగుణశ్రీ, డా॥ చుక్కానాగభూషణం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. *



ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన **సాంఘిక సంక్షేమ శాఖ** ప్రిన్సిపల్ సెక్రటరి **శ్రీమతి కె. సునీత,** ఐ.ఎ.ఎస్., **కమిషనర్ శ్రీ హర్షవర్ధన్,** ఐ.ఎ.ఎస్., మరియు **శ్రీ ఆకునూరి మురళి,** ఐ.ఎ.ఎస్. (వి.ఆర్.ఎస్)

**భారతీయ న్యాయ శాస్త్రజ్ఞుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సంఘసంస్కర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గా ప్రసిద్ధిచెందిన భీంరావ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ రూపకర్తగా, స్వతంత్ర భారత తొలి న్యాయమంత్రిగా, భారత గణతంత్రానికి వ్యవస్థాపక పితామహునిగా స్వేచ్ఛ, సమానత్వం, దేశ సౌభ్రాతృత్వానికై అలుపెరగని కృషి చేశారని గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు విశ్లేషించారు.** డిప్యూటి మేయర్ బాలవజ్రబాబు మాట్లాడుతూ జాతి, కుల, మత, వర్గ, లింగ వివక్షత లేని భారతావని స్థాపనకై తుదిశ్వాస వరకు శ్రమించిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ సమసమాజ స్థాపనకై పోరాడిన మహనీయుడని అన్నారు. డా॥ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని డెసెంబర్ 6, 2021న గుంటూరు లాడ్జ్ సెంటర్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం జరిగింది. ఈ ఫోటో ఎగ్జిబిషన్ లో అంబేద్కర్ గారి జీవిత విశేషాల్ని వివరించే అరుదైన ఫోటోలను ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను వీక్షించిన ప్రముఖులలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ సి.హెచ్. యేసురత్నం, సాంఘిక సంక్షేమశాఖ డిడి మధుసూదనరావు, కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, బోడపాటి ఉషారాణి, బూసి రాజలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు. *





ఇప్పటం గ్రామం, గుంటూరు జిల్లా

# వేస్ట్ పిక్కర్ల జీవన ప్రమాణాల అభివృద్ధికై కృషి చేస్తాం

**- కె. సునీత,** ఐ.ఎ.ఎస్., ప్రిన్సిపల్ సెక్రటరి, సాంఘిక సంక్షేమశాఖ

**చాలీచాలని రోజువారీ సంపాదనతో, నిండీ నిండని ఆకలి కడుపులతో అక్షరజ్ఞానం లేకపోవడంతో అంధకారంలో బ్రతుకులు వెళ్ళదీస్తున్న వేస్ట్ పిక్కర్ల జీవితాలలో మార్పుకై పనిచేస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్న డిబిఆర్సి కృషికి / అడ్వకసీకి స్పందించిన సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కె. సునీత, ఐ.ఎ.ఎస్., గారు వేస్ట్ పిక్కర్ల జీవితాల్లోని వాస్తవ పరిస్థితులను గమనించేందుకు డిబిఆర్సి పనిప్రాంతమైన గుంటూరు జిల్లాలోని ఇప్పటం గ్రామాన్ని సందర్శించడం జరిగింది.**

ఈ సందర్శనలో భాగంగా ప్రిన్సిపల్ సెక్రటరీ గారు నేరుగా వేస్ట్ పిక్కర్లు మరియు వారి పిల్లలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. చాలా సం॥లుగా చెత్త ఏరుకునే వృత్తిలో ఉండడం వలన వేలిముద్రలు సరిగ్గా పడక ప్రభుత్వ గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత పెన్షన్లు వంటివి పొందలేకపోతున్నామని వేస్ట్ పిక్కర్లు తెలియజేయడంతో వెంటనే స్థానిక సచివాలయ సెక్రటరీని పిలిపించి వేస్ట్ పిక్కర్లకు ఐరిస్ ద్వారా ఎన్టైటిల్మెంట్స్ జారీచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఇప్పటంలో వేస్ట్ పిక్కర్లంతా ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన స్థలంలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే వీరికి ఎటువంటి ఇంటి పట్టాలుకూడా ఇంకా జారీచేయకపోవడంతో వీరందరికీ పక్కా ఇళ్ళ మంజూరుకై తనవంతు కృషి చేస్తానని సునీత ఐ.ఎ.ఎస్., గారు హామీ ఇచ్చారు.

వేస్ట్ పిక్కర్ల జీవన భద్రతకై తనవంతు సహకారమందిస్తామన్న ప్రిన్సిపల్ సెక్రటరీ సునీత, ఐ.ఎ.ఎస్, ఆసక్తి కలిగిన ముగ్గురు వేస్ట్ పిక్కర్లకు స్థానిక సెక్రటేరియట్ పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేసేందుకు అవకాశం కల్పించారు. గర్భిణీ, బాలింతలతో మాట్లాడి ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పౌష్టికాహార సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా వారికి గల ప్రభుత్వ వైద్య సదుపాయాలను గురించి కనుక్కుని ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో నమోదుకాని పిల్లల్ని గమనించిన ప్రిన్సిపల్ సెక్రటరీ పిల్లలకు ఆధార్ కార్డులు లేనందున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు ఇతర సదుపాయాల్ని పొందలేకపోతున్నారని తెలుసుకుని ఆధార్ కార్డులు లేనప్పటికీ ముందుగా పిల్లల్ని స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆధార్ కార్డు అప్లయి చేయాలని స్థానిక సచివాలయ సెక్రటరీకి సూచించడంతో ప్రస్తుతం వేస్ట్ పిక్కర్ల కుటుంబాలలోని 10 మంది పిల్లలు బడి బాట పట్టారు.

వేస్ట్ పిక్కర్ల రోజువారీ పని విధానం, ఆదాయం మరియు కోవిడ్ లాక్డౌన్ సమయంలో బయటకు వెళ్ళి చెత్త ఏరుకునేందుకు సైతం అవకాశం లేని పరిస్థితుల్లో వేస్ట్పిక్కర్లు ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని వేస్ట్ పిక్కర్లకు పనిభద్రత, జీవన ప్రమాణాల అభివృద్ధికై తనవంతు పూర్తి సహకారం అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి., ప్రేమ్కుమారి, డిబిఆర్సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, డిబిఆర్సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి. హెచ్. అనిల్కుమార్, స్థానిక సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ✸


వెలుగు కార్యాలయం, లింగపాలెం

# పొదుపు మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**దిగువ మధ్య తరగతి కుటుంబాలలోని మహిళలను ఆర్థిక సాధికారత దిశగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తున్న ప్రణాళికలో స్వయం సహాయక సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. సభ్యుల మధ్య పొదుపు మరియు బ్యాంకింగ్ అలవాట్లను పెంపొందిస్తూ ఉత్పాదక ప్రయోజనాల నిమిత్తం రుణ సహాయాన్ని అందించడం ద్వారా వారు ఆర్థిక సామాజిక అభివృద్ధి సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కృషి చేస్తున్నాయి.**

ఈ స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సభ్యులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని అభివృద్ధి సాధించేందుకు అవసరమైన అవగాహనను కల్పించేందుకు గాను "ఎస్సీ ఎస్టీ స్వయం సహాయక సంఘాలు-అభివృద్ధికి గల అవకాశాలు" అనే అంశంపై ఎస్‌హెచ్‌జి గ్రూపుల ప్రతినిధులు, సభ్యులకు మండలస్థాయి అవగాహనా సదస్సులను ఏర్పాటుచేసింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.

మండల స్థాయి అధికారులు కార్యక్రమాలలో పాల్గొన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులకు ప్రభుత్వం ఎస్‌హెచ్‌జిల ద్వారా స్త్రీ నిధి, ఉన్నతి మరియు బ్యాంక్ లింకేజీల ద్వారా అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గూర్చి పూర్తిస్థాయి అవగాహన కల్పించడంతో పాటు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకుని వారి సందేహాలను నివృతి చేయడం జరిగింది. సంఘంలోని సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాల్ని పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది. కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటు, కోడి పిల్లల పెంపకంతో ఇంటివద్దనే ఆదాయ మార్గాలను


వెలుగు కార్యాలయం, సత్తెనపల్లి


వెలుగు కార్యాలయం, ముప్పాళ్ళ

ఏర్పాటుచేసుకోవాలని తెలియజేయడం జరిగింది. చిరు వ్యాపారులు, వ్యవసాయ కూలీలు అందరూ ఈ-శ్రమ నమోదు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం లభిస్తుందని వివరించడం జరిగింది. గ్రామ స్థాయిలో గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ళకు గాను "వన్‌టైమ్ సెటిల్‌మెంట్" పేరుతో రిజిస్ట్రేషన్ పనులను ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలియజేసి సహకార సంఘాల ద్వారా సమాచారాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని సూచించడం జరిగింది.

**గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో జిల్లా కో-ఆర్డినేటర్లు కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సదస్సులలో ఎ.పి.ఎమ్., మండల సమాఖ్య అధ్యక్షులు, వెలుగు అధికారులు, గ్రామ సర్పంచ్‌లు మరియు దాదాపు 250 మంది మహిళలు పాల్గొన్నారు.**


నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్






వైఎస్సార్ కాలనీ, విజయవాడ

# బాలల హక్కుల వారోత్సవాలు



**నేటి బాలలే రేపటి పౌరులు అనేది నానుడి. అయితే నేటి బాలలూ- ఈనాటి పౌరులే అనేది వాస్తవం. బాలలు భవిష్యత్ దేశాభివృద్ధికి మూలస్థంభాలు. అటువంటి బాలల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణ దేశంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. అర్హులైనప్పటికీ అభివృద్ధికి నోచుకోక తల్లిదండ్రుల కులం, నిరక్షరాస్యత, దారిద్ర్యం, నిరుద్యోగం మరియు వివక్షత వంటి పరిస్థితుల కారణంగా తమ హక్కుల్ని కోల్పోతున్న బాలలకు చదువు, హక్కులు మరియు భవిష్యత్తుపై అవగాహన కల్పించి వారిని ప్రధాన బాలల స్రవంతిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో జాతీయ బాలల దినోత్సవం నవంబర్ 14 నుండి అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం నవంబర్ 20 వరకు నగరాలు, పట్టణాల్లోని మురికివాడలు, మారుమూల గ్రామాల్లోని వాడల్లో బాలల హక్కుల వారోత్సవాలకు శ్రీకారం చుట్టింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.**

## ఈ వారోత్సవాల్లో భాగంగా..

- పిల్లల ప్రాథమిక హక్కులు
- ఆరోగ్యం, పిల్లల అభివృద్ధిలో పౌష్ఠికాహార పాత్ర
- మెరుగైన భవిష్యత్తుకు చదువు యొక్క ఆవశ్యకత
- పిల్లల చదువు, అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు (అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మొ॥)
- గుడ్‌టచ్, బ్యాడ్ టచ్
- బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు
- మంచి అలవాట్లు
- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత
- భారత రాజ్యాంగ ప్రవేశిక

మొదలైన అంశాలపై కరపత్రాల పంపిణీ, నినాదాలు చెప్పించడం, స్ఫూర్తి కథలను వివరించడం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.


కొరిశపాడు, ప్రకాశం జిల్లా





నున్న, విజయవాడ





అమ్మపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా



కస్తూర్బా గురుకుల పాఠశాల, దర్శి



యడ్లలింగయ్య కాలనీ, తెనాలి

వారోత్సవాల్లో పాల్గొన్న పిల్లలందరికీ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. సిటీ కో-ఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ వారోత్సవాల్లో గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లోని 35 ప్రాంతాల్లోని దాదాపు 2500 మంది పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు. వారం రోజులపాటు నిర్వహించిన ఈ వారోత్సవాలలో పిల్లలు-పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

# ప్రింట్ మీడియాలో డి.బి.ఆర్.సి. కార్యక్రమాలు



" నా ప్రజలే ఈ దేశంలో సామ్యవాదాన్ని స్థాపిస్తారు." -డా. బి.ఆర్. అంబేద్కర్



# బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవితంలో కొన్ని ముఖ్యమైన ఘట్టాలు



**1891:** సుబేదార్ రాంజీ సుక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ సంతానంగా మౌ (ఇప్పటి మధ్యప్రదేశ్)లో జన్మించారు. వారి స్వగ్రామం మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లా అంబవాడ గ్రామం.

**1896:** తల్లి మృతి, దపోలీలోని మరాఠీ స్కూల్‌లో విద్యాభ్యాసం ప్రారంభం.

**1900:** సతారా లోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1వ తరగతి విద్యాభ్యాసం, అక్కడి స్కూల్‌లో అంబేద్కర్ అనే గురువు భీమ్‌రావ్‌కు అత్యంత ఇష్టుడు. గురువు పేరుతోనే తనను అంబేద్కర్ అని పిలుచుకున్నాడు. అంటరానివాడంటూ స్కూల్‌లో విడిగా కూర్చోబెట్టేవారు. అందరితో ఆటలు ఆడే అవకాశం లేదు. సంస్కృతం అంటరాని వారికి నేర్పనని గురువు చెప్పడంతో పర్షియన్ ద్వితీయ భాషగా చదువుకున్నాడు. ఉపాధ్యాయులు అంటరానివారి పుస్తకాలు ముట్టుకునేవారు కాదు. ప్రశ్నలడిగేవారు కాదు. అంబేద్కర్ అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు.

**1905:** 14 సం॥రాల వయస్సులో రమాబాయితో వివాహం. అప్పుడామె వయస్సు 9 సం॥రాలు.

**1907-08:** మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణుడయ్యాడు. ప్రత్యేక అభినందన సభలో దాదా క్రిష్ణారావు అర్జున్ కేలూస్కర్ ఆయనకు గౌతమబుద్ధుని జీవిత చరిత్రను బహూకరించారు.

**1908:** ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చేరారు. బరోడా మహారాజు శాయాజీరావు గైక్వాడ్, ప్రొఫెసర్ ముల్లెలు ఆయన చదువుకు సహకరించారు. హాస్టల్ కీపర్ అంబేద్కర్‌కు మంచినీళ్ళు, టీ ఇచ్చేవాడు కాదు.

**1912:** రాజనీతి మరియు అర్థశాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

**1913 ఫిబ్రవరి:** తండ్రి మృతి, బరోడా సంస్థానంలో ఉద్యోగానికి పిలుపు. ఆ సంస్థానంలో కిందిస్థాయి ఉద్యోగులచే అనేక అవమానాలు, తిరిగి ముంబయి పయనం.

**జూలై:** గైక్వాడ్ స్కాలర్‌గా అమెరికా కొలంబియా యూనివర్సిటీలో విద్యాభ్యాసం, విదేశాల్లో చదివిన తొలి అంటరానివానిగా రికార్డ్. అమెరికాలో స్వేచ్ఛాభావాలతో ప్రభావితం. నల్లజాతి నాయకుడు, విద్యావేత్త బుకర్ టి. వాషింగ్టన్, అబ్రహం లింకన్‌ల ప్రభావం అంబేద్కర్‌పై పడింది. ప్రముఖ విద్యావేత్త జూన్‌డ్యూయీని అభిమానించాడు. రోజుకు 18 గం.లు చదివేవాడు.

**1919 జనవరి:** ఇండియాలో ఎన్నికలపై ఏర్పాటుచేసిన సౌత్ బరో కమిషన్ ముందు హాజరై డిప్రెస్డ్ (అంటరానివారికి) వారికి ఓటు హక్కు, ప్రత్యేక నియోజకవర్గాల కోసం సాక్ష్యం.

**1921 జూన్:** యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లో అంబేద్కర్ ఎం.ఎస్సీ (ఎకనామిక్స్) డిగ్రీ కోసం సమర్పించిన థీసిస్ "ప్రొవిన్షియల్ డీసెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా" ఆమోదం.

**1923 ఏప్రిల్:** బారిస్టర్ (బార్-ఎట్-లా) పూర్తి. ఇండియన్ స్టేట్ సెక్రటరీ ఇ.ఎస్.మాంటేగుతో అంటరానివారి సమస్యలపై చర్చ.

**" సమాజ అభివృద్ధి, ఆ సమాజంలోని స్త్రీల అభివృద్ధిలోనే లెక్కించాలి." -డా. బి.ఆర్. అంబేద్కర్**

**జూన్ 20:** అంబేద్కర్ ఛైర్మన్‌గా బహిష్కృత హితకారిణి సభ ఏర్పాటు. **"బోధింపు, పోరాడు, సమీకరించు"** ఈ సంస్థ నినాదం. విద్య, ఆర్థికాభివృద్ధి సంస్థ లక్ష్యాలు.

**1927:** కొలంబియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పురస్కారం.

అంటరానివారికి నీటి హక్కుకై మహద్‌లోని చౌదర్ చెరువు వద్ద పోరాటం. 20వ తారీఖున అంటరానివారితో కలిసి చెరువు నీటిని తాగారు.

**డిసెంబర్ 25:** మానవ హక్కుల వ్యతిరేకమయిన **"మనుస్మృతి"** దహనం.

**1928 మే: అంటరానివారికి ఓటుహక్కు, ప్రత్యేక నియోజకవర్గాలు** కావాలని సైమన్ కమిషన్‌కు మెమోరాండము సమర్పణ మరియు సాక్ష్యం.

**1930 మార్చి:** నాసిక్‌లోని కాలారాం **దేవాలయ ప్రవేశానికై** ఉద్యమం ప్రారంభం. ఈ పోరాటం దాదాపు 5 సం॥లు పైగా సాగింది. కానీ బ్రాహ్మణ పూజారి వర్గం ప్రవేశాన్ని నిరాకరించింది.

**1931 మే:** గాంధీ-ఇర్విన్ ఒప్పందం మేరకు కాంగ్రెస్ ప్రతినిధిగా గాంధీ రెండో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అంబేద్కర్ ప్రతిపాదనలను గాంధీ వ్యతిరేకించారు. గాంధీ-అంబేద్కర్‌ల మధ్య బహిరంగ యుద్ధం మొదలైంది.

**1932 ఆగష్టు: అంటరానివారికి ప్రత్యేక నియోజకవర్గాల ప్రకటన** రామ్‌సే మెక్‌డొనాల్డ్ చేశాడు. అయితే దీనిని వ్యతిరేకిస్తూ గాంధీ ఆమరణ నిరాహార దీక్షను సెప్టెంబర్ 20న మొదలుపెట్టాడు.

**1932 సెప్టెంబర్ 24:** షెడ్యూల్డ్ కులాలకు నియోజక వర్గాల రిజర్వేషన్‌పై అంబేద్కర్ "పూనా ఒప్పందం" గాంధీతో చేసుకొని అతని ప్రాణాలు కాపాడారు.

**1935 మే 27: భార్య రమాబాయి మృతి.**

**1935 డిసెంబర్:** జాత్‌పాక్ తోడక్ మండలి ప్రసంగం కోసం **"కుల నిర్మూలన"** రచన.

**1938 జనవరి:** షెడ్యూల్డ్ కులాలను హరిజనులుగా పిలవాలని కాంగ్రెస్ ప్రతిపాదించిన బిల్లును అంబేద్కర్ వ్యతిరేకించారు.

**1942 ఏప్రిల్:** ఆలిండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ పార్టీ ఏర్పాటు. వైస్రాయి కౌన్సిల్‌లో లేబర్ మంత్రిగా కార్మికుల పని గంటలు 12 గం.ల నుండి 8 గం.లకు తగ్గించడంలో విజయం.

**1944 జనవరి:** ఆర్మీలో మహర్ బెటాలియన్ ప్రారంభించాలని ఉద్యమం. తరువాత కాలంలో మహర్ బెటాలియన్ ఏర్పడింది.

**1944 జూన్: "వాట్ కాంగ్రెస్ అండ్ గాంధీ హేవ్ డన్ టు ద అన్‌టచ్‌బుల్స్"** గ్రంథ రచన.

**జూలై:** పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపన.

**1946 నవంబర్:** పూనా ఒప్పందం రద్దుచేసి ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని డిమాండ్.

**1947 మార్చి:** "స్టేట్స్ అండ్ మైనార్టీస్" ప్రచురణ. ఇది రాజ్యాంగ సభకు అంబేద్కర్ ఇచ్చిన మెమొరాండం.

**1947 జులై:** త్రివర్ణ పతాకం మధ్య అశోక చక్రంతో కూడిన జాతీయ పతాకాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. అంబేద్కర్ జాతీయ పతాక సంఘ సభ్యులు.

**" నా ప్రజలే ఈ దేశంలో సామ్యవాదాన్ని స్థాపిస్తారు." -డా. బి.ఆర్. అంబేడ్కర్**

**1947 ఆగస్టు:** రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నిక.

**1947 ఆగస్టు 15:** కేంద్ర తాత్కాలిక మంత్రివర్గంలో తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం.

**1949 నవంబర్** 25న **భారత రాజ్యాంగ తుది ముసాయిదా**ను రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్‌కు సమర్పించారు.

**నవంబర్ 20:** అంటరానితనాన్ని నిర్మూలిస్తూ రాజ్యాంగంలో ఆర్టికల్ 17 ఆమోదం.

**1951 ఫిబ్రవరి 5:** న్యాయ శాఖామంత్రిగా పార్లమెంట్‌లో "హిందూకోడ్ బిల్" ప్రతిపాదన.

**నవంబర్ 11:** మహిళల హక్కుల కోసం ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లును అడ్డుకున్నందుకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా.

**1952 జనవరి:** మొదటి లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి.

**1952 మార్చి:** కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌కు ఎన్నిక.

**1954:** రంగూన్‌లో జరిగిన ప్రపంచ బౌద్ధ సదస్సుకు హాజరు.

**1955 మే:** భారతీయ బౌద్ధ మహాసభ స్థాపన.


**1956 అక్టోబర్ 14: నాగపూర్‌లో లక్షలాదిమందితో బౌద్ధమత ధర్మస్వీకారం. నవ బుద్ధునిగా ప్రశంసలు.**

**1956 నవంబరు:** ఖాట్మండ్‌లో జరిగిన **"ప్రపంచ బౌద్ధ సదస్సు"**లో **"ది బుద్ధ అండ్ మార్క్స్"** ఉపన్యాసం.

**1956 డిసెంబర్:** రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు ప్రణాళిక రచన.

**1956 డిసెంబర్ 6: మహా పరినిర్వాణం.**

**1990 మార్చి 31:** దేశ అత్యున్నత పౌర పురస్కారం **"భారతరత్న"**ను మరణానంతరం అంబేడ్కర్‌కు ప్రకటించిన భారత ప్రభుత్వం.





వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

ఏప్రిల్ 11

సామాజిక విప్లవకారుడు

# మహాత్మా జ్యోతిరావ్ పూలే

# జయంతి శుభాకాంక్షలు



## పూలే జీవితమే ఒక సందేశం

**సామాజిక విప్లవానికి నిలువెత్తు రూపం మహాత్మాపూలే. ఆయన జీవితం మొత్తం సామాజిక విప్లవ సందేశం. పూలే తన జీవిత కాలంలో (1827-1890) భారతీయ సామాజిక విప్లవానికి అవసరమైన ముడిసరుకును పోగుచేశాడు. ఆ ముడిసరుకును ఒక సమగ్ర సిద్ధాంతంగా మార్చుకోవలసిన బాధ్యత సామాజిక విప్లవకారులందరిదీ.**

### మతం-సత్యం-నైతికత

"నిజమైన నైతిక విలువలే మానవమతానికి పునాది" అని చెప్పిన పూలే మతం సర్వసమానత్వ మతం. సమాజానికి నైతిక విలువలు అందించని మతాన్ని పూలే తిరస్కరించమన్నాడు. ఈ విశ్లేషణ పునాదిగానే అనంతరం అంబేద్కర్ "బౌద్ధం నైతిక విలువల్ని బోధిస్తుంది" అని పేర్కొంటూ ధమ్మాన్ని స్వీకరిస్తాడు.

### సర్వ్ ఏకందర్ స్త్రీ-పురుష్

సర్వ్ ఏకందర్ స్త్రీ-పురుష్ (స్త్రీ-పురుషులు ఒక్కటే) అన్న పూలే నినాదం ఇప్పటికి 120 ఏళ్ళ క్రితంది. మహిళల విద్య జ్ఞానసముపార్జన వారి విముక్తికి దోహదపడుతుందన్న పూలే ఊహ అటుపిమ్మట ఒక పెద్ద ఆదర్శంగా నిలిచిపోయింది. స్వయంగా భార్యను చదివించి ప్రోత్సహించిన ఆచరణ నేటికీ ఎందరో సామాజిక విప్లవకారులకు ఆదర్శం. తారాబాయి షిండే, పండిత రమాబాయి వంటి ఫెమినిస్టులకు పూలే తోడుగా నిలిచాడు. ఇది 1882 సం॥ నాటిమాట. అప్పటికది ఒక గొప్ప తిరుగుబాటు. ఒక గొప్ప సిద్ధాంతం. ద్వితీయ వివాహం సర్వసాధారణమైన ఆరోజుల్లో పిల్లలు లేకపోయినా ఆయన మళ్ళీ వివాహం చేసుకోలేదు. ఒక బ్రాహ్మణ అనాధ యశ్వంత్‌ను దత్తు తీసుకున్నాడు. ఈ ఆచరణ ఆయన సిద్ధాంతం కన్నా వందరెట్లు ముందుంది. బ్రాహ్మణ పితృస్వామ్య వ్యవస్థపై ఆయన చేసిన విశ్లేషణను స్త్రీవిముక్తి ఉద్యమకారులు తప్పక అధ్యయనం చేయాలి.

### అత్యాధునికుడు-సత్యశోధకుడు

పూలే "మహాసిద్ధాంతాన్ని" పట్టుకొని వేలాడలేదు. ఇప్పటికి 150 ఏళ్ళ క్రితం ఆయన చాలా ఆధునికంగా మాట్లాడాడు. 200 ఏళ్ళ తరువాత కూడా ఆయన మాటలు అత్యాధునికంగా ఉంటాయి.

సిద్ధాంతాలు, మహాచరిత్రలు కంటే భిన్నంగా పూలే "సత్యశోధన"కు ప్రాధాన్యతనిచ్చాడు. ఆనాడే జ్ఞానం, అధికారం గురించి మాట్లాడాడు. జ్ఞానం, విద్య, సైన్స్ ఈ మూడూ శూద్రులు, అతి-శూద్రుల అభ్యున్నతికి రాచబాటలని ఆయన చేసిన విశ్లేషణ ఆయన్ను ఉన్నత స్థాయిలో నిలబెట్టింది. సిద్ధాంతాలన్నీ మాసిపోయినా "సత్యం ఒక్కటే" నిలుస్తుందని, జ్ఞాన మార్గంలో "సత్యశోధన" నిరంతరం చేయాలన్న పూలే మాటలు అప్పటికీ, ఇప్పటికీ కూడా అత్యాధునికంగా ఉంటాయి.

**జ్ఞాన మార్గంలో సత్యశోధనకు పూలే చూపిన వెలుగు బాట ఈనాడు దళిత బహుజనులకు ఒక ఆదర్శ సిద్ధాంతంగా నిలిచింది.**

# జై భీమ్!


మానవ గౌరవం !
సామాజిక న్యాయం !!
సామాజిక ప్రజాస్వామ్యం !!!

# భారత రాజ్యాంగ ప్రవేశిక



**భారత** ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వసత్తాక,
సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య,
గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి
పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ **న్యాయాన్ని**,
ఆలోచనల లోనూ, భావప్రకటన లోనూ,
విశ్వాసంలోనూ, నమ్మకంలోనూ, ఆరాధనలోనూ **స్వేచ్ఛనూ**
స్థితిగతుల్లోనూ, అవకాశాల్లోనూ **సమానత్వాన్ని** చేకూర్చడానికి,
అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను
సంరక్షిస్తూ, **సౌభ్రాతృత్వాన్ని** పెంపొందించడానికి
1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో తీర్మానం చేసుకొని
శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని
మాకు మేము సమర్పించుకుంటున్నాం.






DBRC
Dalit Bahujan Resource Centre

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**
డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు-522 002.
ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్ : apdbrc@gmail.com